సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

RNI APTEL / 2018/76380

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 07 సంచిక : 349 | పేజీలు : 08, వెల రూ. 2 రూ/ | శుక్రవారం 20-02-2026

## ఆ ఒక్కటి తప్ప... జైలు జీవితం బాగా ఎంజాయ్ చేశాను



- బెయిల్ పై జైలు నుంచి విడుదలైన అంబటి రాంబాబు
- జైలులో బాత్రూంలో జారిపడటం మినహా తనకు ఎలాంటి ఇబ్బంది కలగలేదని వ్యాఖ్య
- తనను చంద్రబాబు, లోకేశ్ టార్గెట్ చేశారని తీవ్ర ఆరోపణలు

రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి 18 రోజుల తర్వాత బెయిల్‌పై విడుదలైన మిగతా 2లో

## బొత్స గారూ... మీకు చీజ్‌కు,

# నెయ్యికి తేడా తెలియదా?

బొత్స సీడ్స్ ప్యాకెట్ చూపించి నెయ్యి అంటున్నారు.. వైసీపీ నేతలపై అచ్చెన్నాయుడు ఫైర్

హెరిటేజ్ సంస్థ నోటీసులు ఇచ్చినా బుద్ధి మార్చుకోవడం లేదు: బొత్సపై అచ్చెన్న ఫైర్

విజిల్స్ వేస్తూ మండలిలో హంగామా చేసిన వైసీపీ సభ్యులు

చీజ్ ప్యాకెట్ చూపిస్తూ నెయ్యి అంటున్నారని బొత్సపై అచ్చెన్న మండిపాటు

సాక్షి, భారతి సిమెంట్స్ ద్వారా జగన్ ప్రజల సొమ్ము దోచుకున్నారని ఆరోపణ

మండలిలో హెరిటేజ్‌పై వైసీపీ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన మంత్రి అచ్చెన్నాయుడు



హెరిటేజ్ సంస్థపై వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలను రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రంగా ఖండించారు. చీజ్ ప్యాకెట్లు చేతిలో పట్టుకుని, వాటిని నెయ్యి అని చూపిస్తూ ప్రజలను, సభను తప్పుదోవ పట్టిస్తున్నారని, వైసీపీ నేతలకు కనీస అవగాహన ఉందా అని శాసనమండలిలో నిలదీశారు. మండలిలో వైసీపీ సభ్యుల తీరు అత్యంత బాధ్యతారాహిత్యంగా ఉందని ఆయన విమర్శించారు. మిగతా 2లో

మోసానికి షర్టు, ప్యాంటు వేస్తే సీఎం చంద్రబాబు అవుతారని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి విమర్శించారు.

బడ్జెట్ లో పచ్చి అబద్ధాలు, చంద్రబాబు భజన మాత్రమే ఉందన్నారు.

సీఎం చంద్రబాబు హయాంలో ప్రచారం పీక్‌లో ఉంటుందని, పని తక్కువ అని ఎద్దేవా చేశారు.

జీడీపీ జీఎస్డీపీ పై చంద్రబాబు తప్పుడు లెక్కలు చెబుతున్నారని విమర్శించారు.

సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చకపోయినా వాటిని అమలు చేశానని చంద్రబాబు చెబుతున్నారని, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి ఆదాయాన్ని చూస్తే 9.64 శాతం పురోగతి ఉందని, రాష్ట్రాన్ని చూసుకుంటే 1.97 శాతం ఉందని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెప్పారు

అన్ని రాష్ట్రాలతో పోల్చితే మన రాష్ట్రం దిగువన 23 రాష్ట్రాల్లో దిగువన ఉన్నామని పేర్కొన్నారు.

వృద్ధి రేటు మాత్రం దూసుకుపోతున్నామని సీఎం చంద్రబాబు చెబుతున్నారని, 2024-25లో 11.75 శాతంతో దూసుకుపోతున్నామని, దేశమంతా కేవలం 9.8 శాతమేనని సీఎం చెబుతున్నారని ఎద్దేవా చేశారు.

2025-26 రాష్ట్రంలో 10.75 శాతంతో దూసుకుపోతున్నానమని, దేశమంతా 8 శాతమే మాత్రమే ఉందని చంద్రబాబు చెబుతున్నారని తెలిపారు.

మహిళకు ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్నారు.

ఎన్ని సిలిండర్లు ఇచ్చారు?.

## బాబు మీటింగ్ అంటే..

# 25000 పెన్షన్లు కట్

మోసానికి షర్టు, ప్యాంటు వేస్తే ఆయనే:

రైతులకు గిట్టుబాటు ధర లేదు.. ఎంఎస్‌పీ లేదు...

తల్లికివందనంలో మోసమే..

2024-25 బడ్జెట్‌లో 60 లక్షలే

ఈ ఏడాది కూడా తల్లికివందనం పథకంలో భారీగా కోత



చంద్రబాబు అవుతారని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి విమర్శించారు. గుంటూరు జిల్లా తాడేపల్లి నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. బడ్జెట్ లో పచ్చి అబద్ధాలు, చంద్రబాబు భజన మాత్రమే

మోసానికి షర్టు, ప్యాంటు వేస్తే సీఎం ఉందన్నారు. మిగతా 2లో

## ప్రభుత్వాసుపత్రుల అభివృద్ధికి కొత్త పాలసీ



- హైవేలపై ట్రామా సెంటర్ల ఏర్పాటు: సత్యకుమార్
- హైవేలపై ట్రామా సెంటర్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.
- శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యేలు భూమా అఖిలప్రియ, ముప్పిడి వెంకటేశ్వరరావు, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, జ్యోతుల నెహ్రూ, యార్లగడ్డ వెంకటరావు మాట్లాడుతూ తమ నియోజకవర్గాల్లోని 50 పడకల ఆసుపత్రులను 100 పడకల ఆసుపత్రులుగా అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. మిగతా 2లో

## అవసరమైన ఎకో సిస్టమ్ ను

# అక్కడ క్రియేట్ చేయాల్సి ఉంది


### కర్నూలు క్లస్టర్ వర్సిటీని పూర్తి చేస్తాం

ఒకే పార్టీ.. విరుద్ధ తీర్మానాలు

అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేయాలని కోరిన పాణ్యం ఎమ్మెల్యే

క్లస్టర్ యూనివర్సిటీకి రూ.139 కోట్లు మంజూరు కాగా రూ.55 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి వెల్లడి

వచ్చే విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేస్తామన్న మంత్రి నారా లోకేశ్



కర్నూలు క్లస్టర్ యూనివర్సిటీకి సంబంధించి రూ.139 కోట్లు మంజూరు కాగా, అందులో 'రూసా' పథకం కింద రూ.55 కోట్లు ఇప్పటికే ఖర్చు చేశామని మిగతా 2లో

## అన్ని శాఖల సమన్వయంతో


# ఈ ప్రణాళికలకు రూపం ఇచ్చాం

### ఉప్పాడ మత్స్యకారులకు గుడ్ న్యూస్

ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకార సోదరుల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా సమగ్ర ప్రణాళికను రూపొందించామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు

గత ఏడాది అక్టోబర్ 9న కాకినాడ కలెక్టరేట్ లో మత్స్యకారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు అన్వేషించామన్నారు.

తీర కాలుష్య నివారణ, కోత నివారణ, మత్స్య సంపద వృద్ధి, అధునాతన పద్ధతులలో వేట, మార్కెటింగ్ సదుపాయాలు, ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ, ఇలా మత్స్యకారులు జీవితాలకు భద్రత, భరోసా కల్పించేందుకు అవసరం అయిన ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ ప్రణాళికలో పొందుపర్చామని పవన్ కల్యాణ్ చెప్పారు



ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకార సోదరుల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా సమగ్ర ప్రణాళికను రూపొందించామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.అన్ని శాఖల సమన్వయంతో ఈ ప్రణాళికలకు రూపం ఇచ్చామని ఆయన తెలిపారు. మిగతా 2లో

## ప్రపంచంలో మరే దేశానికీ సాధ్యం కాని పని భారత్ చేసి చూపించింది

యూపీఐ వ్యవస్థపై ఫ్రాన్స్ అధ్యక్షుడి ప్రశంసల జల్లు

140 కోట్ల మంది పౌరులకు డిజిటల్ గుర్తింపు కల్పించిందని వ్యాఖ్య

జైపూర్ లో ప్రధాని మోదీతో యూపీఐ అనుభవాన్ని ప్రస్తావించిన మాక్రాన్



భారతదేశానికి చెందిన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ ఫేస్ (యూపీఐ) వ్యవస్థను ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ కొనియాడారు. 140 కోట్ల మంది పౌరులకు డిజిటల్ గుర్తింపును కల్పిస్తూ భారత్ నిర్మించిన మిగతా 2లో

## భారత్‌కు వచ్చిన ప్రతిసారి మార్పు చూసి ఆశ్చర్యపోతున్నా

భారత్‌లో వేగవంతమైన మార్పును చూస్తున్నానన్న సుందర్ పిచాయ్

విద్యార్థిగా ఉన్నప్పుడు ఐఐటీ ఖరగ్‌పూర్‌కు విశాఖ మీదుగా వెళ్లేవాడినన్న సుందర్ పిచాయ్

ఇప్పుడు అదే విశాఖలో గూగుల్ ఫుల్ స్టాక్ ఏఐ హబ్ ఏర్పాటవుతోందని వెల్లడి



తాను భారతదేశంలో సందర్శించిన ప్రతిసారి, వేగవంతమైన మార్పును చూసి ఆశ్చర్యపోతున్నానని గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ అన్నారు. తన తాజా భారత సందర్శన కూడా అందుకు భిన్నమేమీ కాదని, మిగతా 2లో

## 'చంద్రబాబు బండారం బయటపడుతుందనే భయంతోనే'



- ఇందాపూర్‌కు హెరిటేజ్‌కు ఉన్న సంబంధం., హెరిటేజ్‌కు బోలేబాబాకు ఉన్న సంబంధం ఏమిటో చెప్పాలని తాము చర్చకు కోరితే కూటమి నేతల ఎందుకు భయపడుతున్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ప్రశ్నించారు.
- ఇందాపూర్‌కు హెరిటేజ్‌కు ఉన్న సంబంధంపై చర్చకు సిద్ధమని బయట చెప్పుకునే నేతలు.. మండలిలో చర్చకు రమ్మంటే భయపడుతున్నారన్నారు.

ఇందాపూర్‌కు హెరిటేజ్‌కు ఉన్న సంబంధం., హెరిటేజ్‌కు బోలేబాబాకు ఉన్న సంబంధం ఏమిటో చెప్పాలని మిగతా 2లో

ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో 22,407 ఉద్యోగాల కల్పన

ప్రాజెక్టుల పురోగతిపై ఇకపై ప్రతినెలా సమీక్షించనున్న ముఖ్యమంత్రి

విశాఖలో దేశంలోనే అత్యుత్తమంగా 'భారత్ మండపం' నిర్మాణం

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, ఆమోదం పొందిన ప్రతీ ప్రాజెక్టు వేగంగా కార్యరూపం దాల్చాలని ఆయన అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన 15వ రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో రూ.29,021 కోట్ల విలువైన 27 ప్రాజెక్టులకు ఆమోదముద్ర వేశారు.

ఈ భారీ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 22,407 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి.

## 27 ప్రాజెక్టులు, రూ.29,021 కోట్ల పెట్టుబడులకు సీఎం

# చంద్రబాబు ఆమోదం

ప్రాజెక్టుల పురోగతిపై ప్రతినెలా సమీక్ష

పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్‌పై ప్రత్యేక దృష్టి

'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానమే ప్రాతిపదిక కావాలి

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మిగతా 2లో



## శరవేగంగా అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు భూ సేకరణ



- అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డుకు భూమిని సేకరిస్తున్నామని మంత్రి నారాయణ అన్నారు
- అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు పీపీపీ పద్ధతిలో నిర్మాణం చేస్తున్నామని తెలిపారు.
- రాజధాని లోని ట్రంక్ రోడ్స్ మౌలిక సదుపాయాలు , ప్రపంచ బ్యాంకు, హడ్కో, నాబార్డ్, వివిధ సంస్థల ద్వారా 40,847 కోట్లు సమకూర్చామని చెప్పారు.

అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డుకు భూమిని సేకరిస్తున్నామని మంత్రి నారాయణ అన్నారు. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు పీపీపీ పద్ధతిలో నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. మిగతా 2లో

## ప్రపంచంలో మరే దేశానికీ సాధ్యం కాని పని భారత్ చేసి చూపించింది

ఈ వ్యవస్థను ప్రపంచంలో మరే దేశమూ సాధించలేకపోయిందని ఆయన ప్రశంసించారు. 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో బుధవారం మాక్రాన్ మాట్లాడుతూ, సాంకేతికత సామాన్యుల జీవితాలను ఎలా మార్చివేసిందో వివరించారు.మాక్రాన్ తన ప్రసంగంలో ముంబై వీధి వ్యాపారితో తన వ్యక్తిగత అనుభవాన్ని ప్రస్తావించారు. "పదేళ్ల క్రితం ముంబైలోని ఒక వీధి వ్యాపారికి బ్యాంక్ ఖాతా తెరవడానికి చిరునామా లేదు, సరైన పత్రాలు లేవు. కానీ ఈ రోజు, అదే వ్యాపారి తన ఫోన్ ద్వారా దేశంలో ఎవరి నుంచైనా తక్షణమే, ఉచితంగా నగదును స్వీకరించగలుగుతున్నారు'' అని మాక్రాన్ పేర్కొన్నారు. 140 కోట్ల మందికి డిజిటల్ గుర్తింపును అందించడం ద్వారా భారత్ అద్భుతం సృష్టించిందని ఆయన కొనియాడారు. 2024లో మాక్రాన్ భారత్ లో పర్యటించినప్పుడు ప్రధాని మోదీతో కలిసి జైపూర్‌లోని హవా మహల్ సమీపంలో కుల్హాద్ టీ తాగారు. అప్పుడు ప్రధాని మోదీ తన మొబైల్ ఫోన్ ద్వారా బిల్లు చెల్లించడం చూసి మాక్రాన్ ఆశ్చర్యపోయారు. యూపీఐ వ్యవస్థ పనితీరు గురించి మోదీ ఆయనకు వివరించారు.ఫ్రాన్స్‌లో యూపీఐ సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని ప్రధాని మోదీ 2023 జూలైలో ప్రకటించారు. 2024 ఫిబ్రవరిలో భారత్ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను స్వీకరించిన తొలి యూరోపియన్ దేశంగా ఫ్రాన్స్ నిలిచింది. ఎన్ పీసీఐ ఇంటర్నేషనల్ మరియు ఫ్రాన్స్‌కు చెందిన 'లైరా' సంస్థల మధ్య కుదిరిన ఒప్పందంతో ఫ్రాన్స్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో యూపీఐ చెల్లింపులు ప్రారంభమయ్యాయి.దీనివల్ల ఫ్రాన్స్‌కు వెళ్లే భారతీయ పర్యాటకులు, విద్యార్థులు తమ వద్ద ఉన్న యూపీఐ యాప్స్ ద్వారా సులభంగా చెల్లింపులు చేయగలుగుతున్నారు. భారతదేశం నిర్మించిన ఈ డిజిటల్ మౌలిక సదుపాయాలు ఇప్పుడు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని మాక్రాన్ వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి.

## భారత్‌కు వచ్చిన ప్రతిసారి మార్పు చూసి ఆశ్చర్యపోతున్నా

భారత్‌లో మార్పుల వేగం చూస్తున్నానని అన్నారు. ఢిల్లీలోని భారత మండపంలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్' సదస్సులో ఆయన మాట్లాడుతూ, కొత్త ఆవిష్కరణలు ఆర్థిక ఆర్థిక వ్యవస్థను వృద్ధి పథంలో నడిపిస్తాయని అన్నారు.తాను విద్యార్థిగా ఉన్నప్పుడు ఐఐటీ ఖరగ్‌పూర్‌కు విశాఖపట్నం మీదుగా వెళ్లేవాడినని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు అదే విశాఖలో గూగుల్ ఫుల్ స్టాక్ ఏఐ హబ్ ఏర్పాటవుతోందని అన్నారు. విశాఖలో ఏర్పాటు చేయనున్న ఏఐ హబ్‌లో కంప్యూట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సబ్ సీ కేబుల్ గేట్ వే ఉంటాయని తెలిపారు. ఇది భారతదేశంలో ఉద్యోగాలను సృష్టించడంతో పాటు 'ఏఐ' సాంకేతికతను విస్తరిస్తుందని అన్నారు. భారతదేశం సాంకేతికత, డిజిటల్ మౌలిక సదుపాయాలలో ఎంతటి పురోగతి సాధించిందో దీనిని బట్టి అర్థమవుతోందని వెల్లడవుతోందని అన్నారు.ఏఐ సదస్సులో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ అన్నారు. డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్యక్రమాలకు భారత్ సాక్షిగా నిలుస్తోందని అన్నారు. ప్రపంచంలో జరిగే వాటిలో భారత్ నుంచే సగం డిజిటల్ లావాదేవీలు ఉన్నాయని తెలిపారు. భారతదేశాన్ని ఏఐ కేంద్రంగా ప్రధానమంత్రి తీర్చిదిద్దుతున్నారని కితాబునిచ్చారు. సెమీకాన్ ఇండియా, ఇండియా ఏఐ మిషన్‌లో భాగంగా సాంకేతికత అభివృద్ధి జరుగుతోందని అన్నారు. ఏఐ కృత్రిమమేమీ కాదని వాస్తవికమైనదని గుర్తించాలని అన్నారు.

## ప్రభుత్వాసుపత్రుల అభివృద్ధికి కొత్త పాలసీ

రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేయడానికి ప్రభుత్వం కొత్త పాలసీని రూపొందిస్తోందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. హైవేలపై ట్రామా సెంటర్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యేలు భూమా అఖిలప్రియ, ముప్పిడి వెంకటేశ్వర రావు, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, జ్యోతుల నెహ్రూ, యార్లగడ్డ వెంకటరావు మాట్లాడుతూ తమ నియోజకవర్గాల్లోని 50 పడకల ఆసుపత్రులను 100 పడకల ఆసుపత్రులుగా అప్‌గ్రేడ్ చేయాలని కోరారు.

## ఆ ఒక్కటి తప్పు... జైలు జీవితం బాగా ఎంజాయ్ చేశాను

వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జైలు జీవితం తనలో మరింత పట్టుదలను నింపిందని, దాన్ని తాను శిక్షగా కాకుండా ఒక శిక్షణగా భావించానని అన్నారు. అయితే, ఈ సమయంలో తాను ఎదుర్కొన్న ఏకైక ఇబ్బంది బాత్రూంలో జారిపడటమేనని, అది మినహా జైలు జీవితాన్ని పూర్తిగా ఎంజాయ్ చేశానని వ్యాఖ్యానించారు. జైలు నుంచి బయటకు వచ్చిన వెంటనే మీడియాతో మాట్లాడిన ఆయన, కూటమి ప్రభుత్వంపై తన పోరాటం ఇకపై రెట్టింపు ఉత్సాహంతో కొనసాగుతుందని స్పష్టం చేశారు."నన్ను 18 రోజులు జైల్లో పెడితే భయపడతానని చంద్రబాబు, లోకేశ్ అనుకున్నారేమో. కానీ, ఈ అంబటి రాంబాబు ఎవరికీ భయపడే ప్రశ్నే ఉద్భవించదు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చినప్పుడే జైల్లో ఉండటానికి సిద్ధపడ్డాను. నన్ను జైల్లో పెట్టాలని వారు ఎప్పటినుంచో ప్రయత్నిస్తున్నారు, ఇప్పుడు అవకాశం దొరికింది, లోపల పెట్టారు. కానీ కాలం మళ్లీ తిరిగొస్తుంది. వారు చేసిన పాపానికి మూల్యం చెల్లించక తప్పదు" అని అంబటి హెచ్చరించారు. జైలు తనలో మరింత కసిని, పట్టుదలను పెంచిందని, ఒక్క అడుగు కూడా వెనక్కి వేసే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు.తన ఇంటిపై జరిగిన దాడి ఘటనను పూర్తిగా చంద్రబాబు, లోకేశ్ పర్యవేక్షించారని అంబటి రాంబాబు తీవ్ర ఆరోపణలు చేశారు. "సుమారు ఏడు గంటల పాటు నా ఇంటిపై దుండగులు దాడి చేస్తుంటే పోలీసులు అక్కడే ఉన్నారు. వారి సమక్షంలో, వారి రక్షణలోనే ఈ దాడి జరిగింది. నన్ను రక్షించాల్సిన పోలీసులే 'సార్, మీరు గోడ దూకి పారిపోండి' అని చెప్పారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇది ఆటవిక రాజ్యం కాదా?" అని ఆయన ప్రశ్నించారు. దాడి చేసిన వారికి వెంటనే బెయిల్ వచ్చిందని, బాధితుడినైన తనకు మాత్రం 18 రోజుల తర్వాత బెయిల్ లభించిందని అన్నారు. తన భార్యాబిడ్డలను, మనవళ్లను భయభ్రాంతులకు గురిచేశారని, తనను చంపడానికి కూడా ప్రయత్నించారని ఆరోపించారు.జైల్లో అధికారులు నిబంధనల ప్రకారమే వ్యవహరించారని, తాను ప్రత్యేక సౌకర్యాలు ఏవీ కోరలేదని అంబటి తెలిపారు. "జైల్లో పెట్టే ఆహారమే తిన్నాను. అది నాకు నచ్చలేదు. కానీ కలకాలం తినను కదా? బయటి భోజనం కోసం కోర్టు అనుమతి ఇవ్వలేదు. అందుకే లోపలి భోజనమే చేశాను. అందుకే కొంచెం చిక్కినట్టు ఉన్నా, ఆరోగ్యంగానే ఉన్నాను. ఎలాంటి ఇబ్బంది లేదు" అని వివరించారు.జగన్ నాయకత్వంలోనే తన రాజకీయ ప్రస్థానం కొనసాగుతుందని, ప్రాణం ఉన్నంతవరకు ఆయన వెంటే నడుస్తానని అంబటి రాంబాబు పునరుద్ఘాటించారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా, ఎన్ని కేసులు పెట్టినా, ఎన్నిసార్లు జైల్లో పెట్టినా తాను వెనకడుగు వేయనని, ప్రజాస్వామ్యబద్ధంగా ఈ కూటమి ప్రభుత్వాన్ని కూల్చేంతవరకు తన పోరాటం ఆగదని ప్రకటించారు. రాష్ట్రంలో జరిగిన పరిణామాలపై తనకు పూర్తి సమాచారం లేదని, అన్ని విషయాలు తెలుసుకుని గుంటూరులో రేపు విలేకరుల సమావేశంలో సమగ్రంగా మాట్లాడతానని ఆయన వెల్లడించారు.

## శరవేగంగా అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు భూ సేకరణ

రాజధాని లోని ట్రంక్ రోడ్స్ మౌలిక సదుపాయాలు , ప్రపంచ బ్యాంకు, హడ్కో, నాబార్డ్, వివిధ సంస్థల ద్వారా 40,847 కోట్లు సమకూర్చామని చెప్పారు. ఇన్నర్ రింగ్ రోడ్ భూ సమీకరణ అయిపోయిన తర్వాత అభివృద్ధి కోసం కనీసం 24 నుంచి 30 నెలల సమయం పడుతుందని మంత్రి నారాయణ తెలిపారు"రాజధానిలోని ట్రంక్ రోడ్స్ ఏప్రిల్ 2027కి పూర్తి చేసేందుకు ప్రణాళిక చేశాం. ఇన్నర్ రింగ్ రోడ్డులో 96.2. కి.మీ పొడవు,75 మీటర్ల వెడల్పుతో 8o4 వరసలు రోడ్డు నిర్మాణానికి డిజైన్. రెండు ఫేజ్‌లలో ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం. మొదటిప్ ఫేజ్ లో కేతన కొండ నుంచి నున్న వరకు నిర్మాణం. రెండో ఫేజ్‌లో నున్న నుంచి కేతన కొండ వరకు నిర్మాణం. మొదటి దశలో 67.6 కిలోమీటర్ల నిర్మాణం. గుంటూరు జిల్లాలో 14, పల్నాడు జిల్లాలో 3, కృష్ణా జిల్లాలో 6 , ఎన్టీఆర్ జిల్లాలో 3 గ్రామాలు , మొత్తం 26 గ్రామాల ద్వారా నిర్మాణం. మొదటి దశకు డీపీఆర్ కూడా సిద్ధమయ్యింది. మొదటి దశ నిర్మాణానికి భూ సమీకరణ ప్రారంభించాం. ఆరు నెలల్లో భూ సమీకరణ పూర్తి చేసే విధంగా అధికారులకు ఆదేశాలు ఇచ్చాం. రాజధాని పరిధిలో 55 ట్రంక్ రోడ్స్ నిర్మాణం. 45 ట్రంక్ రోడ్స్ 18,779 కోట్ల తో టెండర్స్ పిలిచాం. అన్ని నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. ట్రంక్ రోడ్స్, లేఅవుట్ రోడ్స్, బిల్డింగ్స్ కి 6,229 కోట్లు ఇప్పటికే నిర్మాణ సంస్థలకు చెల్లించడం జరిగింది. 2027 మార్చ్ కి ట్రంక్ రోడ్స్ పూర్తి అవుతాయి." అని మంత్రి నారాయణ తెలిపారు.

## 'చంద్రబాబు బండారం బయటపడుతుందనే భయంతోనే'

తాము చర్చకు కోరితే కూటమి నేతల ఎందుకు భయపడుతున్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ప్రశ్నించారు. శాసనమండలి సమావేశాల్లో భాగంగా మీడియా పాయింట్ వద్ద ఆమె మాట్లాడుతూ.. ఇందాపూర్‌కు హెరిటేజ్‌కు ఉన్న సంబంధంపై చర్చకు సిద్ధమని బయట చెప్పుకునే నేతలు.. మండలిలో చర్చకు రమ్మంటే భయపడుతున్నారన్నారు. అసలు టీడీపీ నేతలు ఎందుకు చర్చకు భయపడుతున్నారని వరుద కల్యాణి నిలదీశారు. 'మూడు రోజుల నుంచి వాయిదా తీర్మానం ఇస్తున్నాం. చర్చ పెట్టండి.. ఇందాపూర్ వెనుక ఉన్న గుట్టు బయటపెడతాం. నెయ్యికి ఛీజ్ కు తేడా తెలియదని మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతున్నారు. మేం ఏం మాట్లాడామో తెలుసుకుని అచ్చెన్నాయుడు మాట్లాడితే మంచిది. ఇందాపూర్ తమ మాన్యుఫ్యాక్చర్ యూనిట్ అని హెరిటేజ్ ప్రకటించింది. బోలేబాబా కూడా ఇదే విషయాన్ని ప్రకటించింది. మొన్నటి వరకూ తక్కువ ధరకు ఇందాపూర్,నందిని నెయ్యి సరఫరా చేశాయి. ఇప్పుడు ఇందాపూర్ రూ. 658కి , నందిని రూ. 710కి ఎలా సప్లై చేస్తున్నాయిటిటిడి చరిత్రలో ఇంత ఎక్కువ ధరకు నెయ్యి టెండర్లు కట్టబట్టలేదు. లడ్డూ పై తప్పుడు ప్రచారం చేసి తమ సంస్థలకు ఎక్కువ ధరకు నెయ్యి టెండర్లు కట్టబెట్టారు. రెండు రూపాయలు పాల ధర పెరిగితే నెయ్యి ధర రెండొందల శాతం పెరుగుతుందా?, సిబిఐ జాబితాలో ముద్దాయిలుగా ఉన్న వారిని ఎక్స్ పర్ట్ కమిటీలో వేశారు. టీటీడీ నిబంధనలు సడలించి ఇందాపూర్‌కు టెండర్లు కట్టబెట్టారు. మా నాయకుడు వైఎస్ జగన్‌పై తప్పుడు ప్రచారం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఏడాదిన్నర నుంచి లడ్డూ పై చంద్రబాబు,పవన్ తప్పుడు ప్రచారం చేశారు. పందికొవ్వు ,జంతువుల కొవ్వు,యఫిష్ ఆయిల్ కలిసిందని నోటికొచ్చినట్లు మాట్లాడారు. సిబిఐ రిపోర్టులో ఎలాంటి జంతువుల కొవ్వు లేదని తేలింది. ఇప్పుడు బాత్ రూమ్ కెమికల్స్ కలిపారని మరో ప్రచారం మొదలు పెట్టారు. ఇందాపూర్ , బోలేబాబా పై చంద్రబాబు, పవన్ చర్చకు ఒప్పుకోవాలి.

# బాబు మీటింగ్ అంటే.. 25000 పెన్షన్లు కట్

సీఎం చంద్రబాబు హయాంలో ప్రచారం పీక్‌లో ఉంటుందని, పని తక్కువ అని ఎద్దేవా చేశారు. జీడీపీ జీఎస్డీపీ పై చంద్రబాబు తప్పుడు లెక్కలు చెబుతున్నారని విమర్శించారు. బడ్జెట్ లెక్కలు నిజమైతే ప్రజలు తలసరి ఆదాయం పెరగాలి కదా అని ప్రశ్నించారు. వైసీపీ హయాంతో పోల్చితే చంద్రబాబు హయాంలో రాష్ట్ర ఆదాయం పెరుగుదల నామ మాత్రమేనని జగన్ వ్యాఖ్యానించారు. బడ్జెట్‌తో ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని తెలిపారు.సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చకపోయినా వాటిని అమలు చేశానని చంద్రబాబు చెబుతున్నారని, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి ఆదాయాన్ని చూస్తే 9.64 శాతం పురోగతి ఉందని, రాష్ట్రాన్ని చూసుకుంటే 1.97 శాతం ఉందని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెప్పారు. అన్ని రాష్ట్రాలతో పోల్చితే మన రాష్ట్రం దిగువన 23 రాష్ట్రాల్లో దిగువన ఉన్నామని పేర్కొన్నారు. వృద్ధి రేటు మాత్రం దూసుకుపోతున్నామని సీఎం చంద్రబాబు చెబుతున్నారని, 2024-25లో 11.75 శాతంతో దూసుకుపోతున్నామని, దేశమంతా కేవలం 9.8 శాతమేనని సీఎం చెబుతున్నారని ఎద్దేవా చేశారు. 2025-26 రాష్ట్రంలో 10.75 శాతంతో దూసుకుపోతున్నానమని, దేశమంతా 8 శాతమే మాత్రమే ఉందని చంద్రబాబు చెబుతున్నారని తెలిపారు. 9.64 శాతం ఆదాయాలు గ్రోత్ రేట్ నమోదు చేస్తే కేంద్రం.. జీడీపీ గ్రోత్ రేట్ 8 శాతం, 2024లో 9.8 శాతం చూపిస్తోందన్నారు. 1.99 శాతం చంద్రబాబు నమోదు చేస్తావుంటే ఏరకంగా జీఎస్‌డీపీ వృద్ధి రేటు 11.5 శాతం, 10.75 శాతం నమోదు అవుతుందని, ఎవరి చెవులో పువ్వులు పెడుతున్నారని జగన్ విమర్శించారు."2014కల్లా అప్పులు రూ.లక్షా 47 వేల 717 కోట్లుగా ఉంది. బాబు దిగిపోయే నాటికి రూ.3 లక్షల 90 వేల 247 కోట్ల అప్పులు కాగా మేం దిగిపోయే నాటికి రాష్ట్ర అప్పు రూ.7లక్షల 21 వేల 918 కోట్లు. కానీ.. రూ.9లక్షల 74 వేల కోట్లు అని చంద్రబాబు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉంటూ ఇలా తప్పుడు ప్రచారాలు చేయవచ్చా.?" అని ఎస్ జగన్ ప్రశ్నించారు.చంద్రబాబు ప్రభుత్వంలో పెన్షన్‌దారులను భారీగా తొలగిస్తున్నారని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్. కొత్త పెన్షన్లకు దరఖాస్తులు కూడా తీసుకోవడం లేదన్నారు.అలాగే, ఈ ఏడాది కూడా తల్లికివందనం పథక?ంలో భారీగా కోత విధించబోతున్నారని వైఎస్ జగన్ చెప్పుకొచ్చారు. యువగళం పేరుతో నిరుద్యోగ యువతను మభ్యపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను దారుణంగా మోసం చేస్తున్నారని తెలిపారు.వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ తాడేపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ..'ఎన్నికల సమయంలో ఏపీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ అన్నారు. 20 లక్షల మందికి లక్షా 44వేల కోట్లు బాకీ పడ్డారు. సూపర్ ఫ్లాప్ సినిమా చూపిస్తూ.. బాబు హిట్ అంటున్నాడు. చంద్రబాబు ప్రతీ మీటింగ్‌కు 25వేల పెన్షన్లు కట్. మా ప్రభుత్వంలో మేము 66,34,372 మందికి పెన్షన్లు ఇచ్చాం. బాబు ప్రభుత్వంలో 18 నెలల్లోనే 5,38,636 పెన్షన్లు కట్ చేశారు. ఈ ఏడాది 7,45,993 పెన్షన్లు కట్ చేసేందుకు సిద్ధమయ్యారు. కొత్త పెన్షన్లకు దరఖాస్తులు కూడా తీసుకోవడం లేదు. ఇప్పటికే రెండు లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఆరు నెలలకు ఒకసారి కొత్త పెన్షన్లు అప్‌డేట్ అయ్యేవి. 2019లో చంద్రబాబు దిగిపోయే నాటికి 39 లక్షల పెన్షన్లు మాత్రమే ఉండేవి. 2024 నాటికి మేము 66 లక్షలకు పైగా పెన్షన్లు ఇచ్చాం.యూడీఐఎస్ఈ డేటా ప్రకారం మేము దిగిపోయే నాటికి ప్రభుత్వ స్కూల్స్‌లో 87,41,885 మంది పిల్లలున్నారు. ప్రతీ పిల్లాడికి చంద్రబాబు 15000 చొప్పున ఇస్తానన్నాడు. బడ్జెట్ ప్రకారమే రూ.13,112 కోట్లు ఇవ్వాలి. 2024-25లో తల్లికి వందనం పూర్తిగా ఎగ్గొట్టారు. 2025-26లో కొందరికే ఇచ్చారు. అది కూడా పూర్తిగా కాదు. ఇప్పటి బడ్జెట్‌లో రూ.8456 కోట్లు మాత్రమే తల్లికి వందనానికి చూపించారు. అంటే ఈ ఏడాది కూడా భారీగా కోత విధించబోతున్నారు.మహిళకు ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్నారు. ఎన్ని సిలిండర్లు ఇచ్చారు?. మహిళలు ఎక్కడికి వెళ్లినా ఉచిత బస్సు ప్రయాణం అన్నారు.

## 27 ప్రాజెక్టులు, రూ.29,021 కోట్ల పెట్టుబడులకు సీఎం చంద్రబాబు ఆమోదం

'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, ఆమోదం పొందిన ప్రతీ ప్రాజెక్టు వేగంగా కార్యరూపం దాల్చాలని ఆయన అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన 15వ రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో రూ.29,021 కోట్ల విలువైన 27 ప్రాజెక్టులకు ఆమోదముద్ర వేశారు. ఈ భారీ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 22,407 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి.ఈ కీలక సమావేశానికి మంత్రులు నారా లోకేశ్, అనగాని సత్యప్రసాద్, టీజీ భరత్, పి.నారాయణ, కె.అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్దన్ రెడ్డి, కందుల దుర్గేశ్, వాసంశెట్టి సుభాష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సహా పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఐటీ, విద్యుత్, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, మౌలిక వసతులు, పరిశ్రమల రంగాల్లో ఈ కొత్త ప్రాజెక్టులు కొలువుదీరనున్నాయి.ప్రభుత్వం ఆమోదం తెలిపిన తర్వాత కూడా ప్రాజెక్టులు క్షేత్రస్థాయిలో ముందుకు సాగకపోవడంపై సీఎం అసహనం వ్యక్తం చేశారు. ఇకపై ప్రతీ నెలా ప్రాజెక్టుల పురోగతిపై తాను స్వయంగా సమీక్ష నిర్వహిస్తానని చంద్రబాబు స్పష్టం చేశారు. ఒప్పందాలు కుదుర్చుకున్న సంస్థల యాజమాన్యాలతో అధికారులు నిరంతరం టచ్‌లో ఉంటూ, వారికి కావాల్సిన సహకారం అందించి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. గూగుల్, ఆర్సెల్లార్ మిట్టల్, బీపీసీఎల్ వంటి మెగా ప్రాజెక్టుల ఏర్పాటుకు ఎలాంటి ఆటంకాలు ఉండకూడదని తేల్చిచెప్పారు. సూర్యలంక, పోలవరం, పులికాట్, గండికోట, శ్రీశైలం, మదనపల్లి, హార్సిలీ హిల్స్ వంటి ప్రాంతాల్లో క్లస్టర్లు ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకట్టుకునేలా షాపింగ్ మాల్స్, హోటళ్లు నిర్మించాలని అన్నారు. విశాఖలో నిర్మించ తలపెట్టిన 'భారత్ మండపం' దేశంలోనే అత్యుత్తమ కన్వెన్షన్ సెంటర్‌గా, ఒక ఐకానిక్‌గా నిలిచిపోవాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో 50 వేల హోటల్ రూములు లక్ష్యంగా పెట్టుకోవాలని, హెల్త్ టూరిజం, స్పోర్ట్స్ సిటీ, క్రియేటివ్ సిటీ వంటివి నెలకొల్పాలని అన్నారు. తిరుపతిని ఒక 'మ్యారేజ్ డెస్టినేషన్'గా తీర్చిదిద్దాలని, ఫుడ్ ప్రాసెసింగ్‌లో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని సూచించారు. ఆక్వా రంగంలో విలువ జోడింపు ద్వారా అమెరికాకు ఎగుమతులు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు.యువతకు లభించిన ఉద్యోగాల వివరాలను 'నైపుణ్యం పోర్టల్'లో నమోదు చేసి, ఇంకా ఎన్ని ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయో రియల్ టైమ్‌లో అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. త్వరలోనే కొత్త వేర్ హౌసింగ్ పాలసీని తీసుకురావాలని, ప్రధాన నగరాల్లో ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల సంఖ్యను పెంచాలని కూడా సీఎం సూచించారు. ఇప్పటివరకు జరిగిన 15 ఎస్ఐపీబీ సమావేశాల ద్వారా రాష్ట్రానికి మొత్తం రూ.9,03,726 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించగా, వాటి ద్వారా 8,58,082 ఉద్యోగాలు వస్తాయని అధికారులు తెలిపారు.

15వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదం పొందిన ప్రాజెక్టుల వివరాలు:

1.యశస్వ పవర్ ఎల్ఎల్‌పీ: శ్రీ సత్యసాయి జిల్లాలో సోలార్ విద్యుత్ పార్క్, రూ.1,200 కోట్ల పెట్టుబడి, 690 మందికి ఉద్యోగాలు.

2.క్రోమా ఆటార్ ఇంటర్నేషనల్: పల్నాడు జిల్లాలో కంప్రెస్ట్ బయోగ్యాస్, రూ.2,000 కోట్ల పెట్టుబడి, 5,000 మందికి ఉద్యోగాలు.

3.క్లీన్ రెన్యూవబుల్ ఎనర్జీ హైబ్రీడ్ ట్వల్వ్ ప్రైవేట్ లిమిటెడ్: అనంతపురం జిల్లాలో పవర్ ప్రాజెక్టు, రూ.1,391 కోట్ల పెట్టుబడి, 200 మందికి ఉద్యోగాలు.

4.క్లీన్ రెన్యూవబుల్ ఎనర్జీ హైబ్రీడ్ థర్టీన్ ప్రైవేట్ లిమిటెడ్: అనంతపురం జిల్లాలో పవర్ ప్రాజెక్టు, రూ.1,391 కోట్ల పెట్టుబడి, 200 మందికి ఉద్యోగాలు.

5.రెన్యూ ఫోటో వోల్టాయిక్స్ ప్రైవేట్ లిమిటెడ్: కర్నూలు జిల్లాలో సోలార్ హైబ్రీడ్ ప్రాజెక్టు, రూ.1,461 కోట్ల పెట్టుబడి, 500 మందికి ఉద్యోగాలు.

6.ఎన్టీపీసీ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్: కర్నూలు జిల్లాలో సోలార్ పవర్ ప్రాజెక్టు, రూ.4,500 కోట్ల పెట్టుబడి, 3,100 మందికి ఉద్యోగాలు.

## అవసరమైన ఎకో సిస్టమ్ ను అక్కడ క్రియేట్ చేయాల్సి ఉంది

ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. బ్యాలెన్స్ పనులు వచ్చే విద్యా సంవత్సరంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. శాసనసభలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ, క్లస్టర్ యూనివర్సిటీలో పెండింగ్ పనులు పూర్తి చేయడానికి రూ.74.5 కోట్లు అవసరమని తెలిపారు.ఏ కార్యక్రమం చేసినా క్లస్టర్ బేస్ అప్రోచ్ తో అభివృద్ధి చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన అని తెలిపారు. ఇందుకోసం వర్టికల్ - హారిజంటల్ ఇంటిగ్రేషన్ చేపట్టాల్సి ఉందని అన్నారు. అవసరమైన ఎకో సిస్టమ్ ను అక్కడ క్రియేట్ చేయాల్సి ఉందని వెల్లడించారు. కర్నూలు పార్లమెంటు పరిధిలో కూటమి ప్రభుత్వం వచ్చాక పెద్దఎత్తున పారిశ్రామిక పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. ఇందులో భాగంగా స్పెషలైజేషన్ పై దృష్టి సారించడానికి కర్నూలులో క్లస్టర్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని చెప్పారు.అంతకుముందు ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర విభజన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు కర్నూలులో సిల్వర్ జూబ్లీ, కేవీఆర్ ఉమెన్స్ డిగ్రీ కాలేజి ఫర్ ఉమెన్, గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలను ఒకే గూటి కిందకు తెచ్చి క్లస్టర్ యూనివర్సిటీ ఏర్పాటు చేశారని అన్నారు. గతంలో ముఖ్యమంత్రి చొరవ చూపి 'రూసా' పథకం కింద రూ.55 కోట్లు మంజూరు చేయించి, పనులు చేపట్టారని తెలిపారు.భవనాల నిర్మాణం చేపట్టి ఎంఎస్ వైరాలజీ, కెమికల్ టెక్నాలజీ, ఎంసీఏ వంటి కోర్సులు ప్రారంభించేందుకు జగన్నాథగట్టు పక్కన 50 ఎకరాల్లో క్లస్టర్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం క్లస్టర్ యూనివర్సిటీని నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.20 కోట్ల పెండింగ్ బిల్లులను కూడా మంజూరు చేసిందని తెలిపారు.అయితే కాంట్రాక్టర్ ఇంతవరకు పనులు మొదలుపెట్టలేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కాంట్రాక్టర్ సెక్యూరిటీని కూడా తొలగించడంతో అక్కడి భవనాలు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయని వాపోయారు. తక్షణమే అసంపూర్తిగా ఉన్న భవనాలు పూర్తి చేసి, కర్నూలు క్లస్టర్ యూనివర్సిటీ ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే చరితారెడ్డి విజ్ఞప్తి చేశారు.శాసనమండలిలో వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ పార్టీ ఎమ్మెల్సీలపై పట్టు కోల్పోయారని మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు. అసెంబ్లీ లాబీలో బుధవారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేస్తూ.. మండలిలో వైసీపీ ఎమ్మెల్సీల తీరును ఎండగట్టారు. ఒకే పార్టీ నుంచి ఇద్దరు ఎమ్మెల్సీలు పరస్పర విరుద్ధంగా రెండు వాయిదా తీర్మానాలు ఇచ్చారన్నారు. ఒకరు లడ్డూ కల్తీపై చర్చకు డిమాండ్ చేస్తుంటే, మరొకరు ఇందాపూర్ డెయిరీపై చర్చకు డిమాండ్ చేస్తున్నారని అన్నారు. వారి కొట్లాటలో ఎవరు పైచేయి సాధిస్తారో తెలుసుకోవాలని ఆసక్తిగా ఎదురు చూస్తున్నామని అన్నారు.ముహూర్తం చూసుకుని పార్టీని ప్రకటిస్తామని తెలిపారు. తమ పార్టీ పేరులో 'తెలంగాణ' ఉంటుందని స్పష్టం చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాను సిద్దిపేట లేదా బోధన్ నియోజకవర్గాల నుంచి పోటీ చేసే అవకాశం ఉందని అన్నారు. అయితే సిద్దిపేట మొదటి ప్రాధాన్యత అన్నారు.హైదరాబాద్‌లోని జాగృతి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఆర్టీసీని ప్రభుత్వ సంస్థగా మార్చే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకంతో బస్సుల ఆక్యుపెన్సీ రేషియో పెరిగిందని, దీంతో ఉద్యోగులపై పని ఒత్తిడి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

## అన్ని శాఖల సమన్వయంతో ఈ ప్రణాళికలకు రూపం ఇచ్చాం

గత ఏడాది అక్టోబర్ 9న కాకినాడ కలెక్టరేట్ లో మత్స్యకారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు అన్వేషించామన్నారు. తీర కాలుష్య నివారణ, కోత నివారణ, మత్స్య సంపద వృద్ధి, అధునాతన పద్ధతులలో వేట, మార్కెటింగ్ సదుపాయాలు, ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ, ఇలా మత్స్యకారులు జీవితాలకు భద్రత, భరోసా కల్పించేందుకు అవసరం అయిన ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ ప్రణాళికలో పొందుపర్చామని పవన్ కల్యాణ్ చెప్పారు.గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపర్చడంతోపాటు వ్యవసాయ అభివృద్ధి, ప్రత్యామ్నాయ ఉపాధి కల్పన తదితర అంశాలను కూడా పరిగణలోకి తీసుకున్నామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వివిధ శాఖల ఉన్నతాధికారులు, మెరైన్ ఫిషరీస్ నిపుణులు, జిల్లా అధికారుల సహకారంతో రూపొందించిన ఈ ప్రణాళికను వచ్చే పిఠాపురం పర్యటనలో ప్రకటించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నిర్దిష్ట లక్ష్యంతో రూపొందించిన ప్రణాళిక - ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారుల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్, యునైటెడ్ నేషన్స్ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఏఐపై తొలినాళ్లలో అనేక సందేహాలు వచ్చాయని.. నిప్పురవ్వను రాజేసిన యుగం నుంచి ఇప్పుడు ఏఐ యుగం వరకు మనిషి మేధస్సు ఎదిగిందన్నారు."ప్రపంచం ఆరో వంతుకు భారత్ ప్రాతినిధ్యం వహిస్తోంది. ఏఐ కేంద్రంగా భారత్ మారుతోంది. ఏఐ కంట్రోల్ మనిషిదే అయి ఉండాలి. ప్రపంచంలోనే అతిపెద్ద, చారిత్రాత్మక ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ జరుగుతోంది. కొత్త టెక్నాలజీ ఆవిష్కరణకు ఈ వేదిక దోహదం చేస్తుంది. ఏఐ విజన్‌తో పాటు, సామాజిక బాధ్యత కూడా చాలా ముఖ్యం. ఏఐ సమ్మిట్ నిర్వహణ భారత్‌కే కాదు.. దక్షిణాసియాకే గర్వ కారణం. యువత ఇప్పుడు ఏఐని ప్రయోజనకంగా ఉపయోగిస్తోంది. ఏఐ కూడా కత్తికి రెండు వైపుల పదునున్న అస్త్రం. భారత్‌కు యువత.. కొత్త శక్తి, ఆస్తిగా మారారు. ఏఐ టెక్నాలజీ వినియోగం, వాటి ఫలితాలపై తుది నిర్ణయం మనిషిదే అయి ఉండాలి" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పెయిన్ అధ్యక్షుడు పెడ్రో సాంచెజ్, ఫిన్లాండ్ ప్రధాని పెటెరీ ఓర్పోతోపాటు సెర్బియా అధ్యక్షుడు అలెక్సాండర్ వుకిక్, ఎస్టోనియా అధ్యక్షుడు అలార్ కరీస్, కజకిస్తాన్ ప్రధానమంత్రి ఒల్జాస్ బెక్తెనోవ్, క్రొయేషియా ప్రధానమంత్రి అండ్రెజ్ ప్లెంకోవిక్‌తో వేర్వేరుగా సమావేశమయ్యారు. భారత్-యూరోపియన్ యూనియన్(ఈయూ) మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ)తో భారత్--ఈయూ సంబంధాల్లో సువర్ణ అధ్యాయం ప్రారంభమైందని, దీంతో ఇరుపక్షాల సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. బుధవారం ఢిల్లీలో ఏఐ ఇంపాక్ట్ సదస్సు సందర్భంగా ఈ భేటీలు జరిగాయి. ఆయా దేశాల అధినేతలతో సమావేశం అనంతరం మోదీ 'ఎక్స్'లో పోస్టుచేశారు. స్పెయిన్ అధ్యక్షుడు సాంచెజ్‌తో ఫలవంతమైన సమావేశం జరిగినట్లు వెల్లడించారు. భారత్-స్పెయిన్ మధ్య ద్వైపాక్షిక అంశాలతోపాటు స్నేహ సంబంధాలను మరింత పటిష్టం చేసుకోవడానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించామని తెలిపారు. వ్యాపారం, వాణిజ్యం, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధన వనరులు, అంతరిక్షం, పర్యాటకం, రక్షణ, టెక్నాలజీ తదితర కీలక రంగాల్లో పరస్పర సహకారంపై అభిప్రాయాలు పంచుకున్నామని ఉద్ఘాటించారు. 2026వ సంవత్సరం భారత్--స్పెయిన్ భాగస్వామ్యానికి సాంస్కృతిక, పర్యాటక, కృత్రిమ మేధ(ఏఐ) సంవత్సరమని వివరించారు. ఇరుదేశాల ప్రజల మధ్య బంధం మరింత బలపడటం తథ్యమని చెప్పారు. స్పెయిన్ యూనివర్సిటీల నుంచి ప్రతినిధి బృందం భారత్‌కు రావడం సంతోషంగా ఉందన్నారు. భారత్--ఈయూ ఎఫ్‌టీఏ వల్ల స్పెయిన్‌తో ఆర్థిక భాగస్వామ్యంపై సానుకూల ప్రభావం కచ్చితంగా ఉంటుందని స్పష్టంచేశారు. ఇరుదేశాల ప్రజలకు నూతన అవకాశాలు అందుబాటులోకి వస్తాయన్నారు. భారత్, ఈయూ మధ్య జనవరి 27న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. దీన్ని 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్'గా ఇరుపక్షాలు అభివరణస్తున్నాయి.

## బొత్స గారూ... మీకు చీజ్‌కు, నెయ్యికి తేడా తెలియదా?

ఇందాపూర్ డెయిరీకి, హెరిటేజ్ సంస్థకు ఎలాంటి సంబంధం లేదని గత రెండు రోజులుగా తాను స్పష్టంగా సమాధానం ఇస్తున్నప్పటికీ, అదే అంశాన్ని పట్టుకుని సభా సమయాన్ని వృథా చేయడం దుర్మార్గమని అచ్చెన్నాయుడు అన్నారు. ముఖ్యంగా మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణను ఉద్దేశించి, "చీజ్ ప్యాకెట్లను చూపిస్తూ నెయ్యి ప్యాకెట్లు అంటూ ప్రజలను మోసం చేస్తున్నారు. మీకు చీజ్‌కు, నెయ్యికి మధ్య తేడా కూడా తెలియదా?" అని ఎద్దేవా చేశారు. హెరిటేజ్‌పై అంతగా అనుమానాలు ఉంటే ఒక్కటుంటే ఒక్క చిన్న ఆధారాన్నైనా సభ ముందు పెట్టాలని, లేనిపక్షంలో బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ అసత్య ప్రచారాలపై హెరిటేజ్ సంస్థ ఇప్పటికే వైసీపీ నేతలకు లీగల్ నోటీసులు పంపిందని, వాటికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత వారిపై ఉందని అచ్చెన్నాయుడు గుర్తుచేశారు. "గతంలో రాయలసీమలో ఫ్యాక్షన్ రాజకీయాలతో పచ్చని తోటలు నరికించినట్లు, ఇప్పుడు ప్రతిష్ఠాత్మక సంస్థల ఆర్థిక మూలాలపై దాడి చేయాలని చూడటం మీ ఫ్యాక్షన్ మనస్తత్వానికి నిదర్శనం" అని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ప్రభుత్వాలను అడ్డం పెట్టుకుని భారతి సిమెంట్ పేరుతో ప్రభుత్వ ధనాన్ని దోచుకున్న చరిత్ర వైసీపీదని, కానీ హెరిటేజ్ సంస్థ ప్రభుత్వాలతో సంబంధం లేకుండా పారదర్శకంగా వ్యాపారం చేయాలనే చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న సంస్థ అని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. నిత్యం వాయిదా తీర్మానాలతో సభను పక్కదారి పట్టించడం మానేసి, దమ్ముంటే ఆధారాలతో మాట్లాడాలని, నిర్మాణాత్మక చర్చకు రావాలని వైసీపీకి ఆయన సవాల్ విసిరారు.ఏపీ శాసనమండలిలో వైసీపీ సభ్యులపై మంత్రి అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందాపూర్ డెయిరీకి, హెరిటేజ్ కు ఎలాంటి సంబంధం లేదని అన్నారు.వైసీపీ నేతలు ఏమాత్రం తెలుసుకోకుండా ఆందోళన చేస్తున్నారని అన్నారు. హెరిటేజ్ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే వైసీపీ నాయకులు ఆందోళన చేస్తున్నారని అన్నారు. బొత్స సత్యనారాయణ మీడియా సమావేశంలో సీడ్స్ ప్యాకెట్ చూపిస్తూ నెయ్యి అని చెబుతున్నారని విమర్శించారు. సీనియర్ నేతకు కనీసం నెయ్యికి విత్తనాల ప్యాకెట్ కు సంబంధం తెలియదా అని ప్రశ్నించారు.దానికి హెరిటేజ్ సంస్థ నోటీసులు కూడా ఇచ్చిందని అన్నారు. హెరిటేజ్ సంస్థకు ఇందాపూర్ డెయిరీకి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. ఎలాంటి ఆధారాలు ఉన్నా తీసుకురావాలని చెప్పారు. హెరిటేజ్ సంస్థ ఓ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాల్లో ఏ రాష్ట్రంతో కూడా వ్యాపారలావాదేవీలు జరపకూడదని హెరిటేజ్ నిర్ణయం తీసుకుందని చెప్పారు. గత ప్రభత్వం హయాంలో సాక్షి పేరుతో ప్రభుత్వ ధనాన్ని దోచుకున్నారని అన్నారు. ప్రతిరోజూ ఒకే అంశంపై వాయిదా తీర్మానం ఇచ్చి సభా సమయాన్ని వృథా చేస్తున్నారని విమర్శించారు.ఏపీ శాసనమండలి సమావేశాల్లో గందరగోళ పరిస్థితి నెలకొంది. సభలోకి విజిల్స్ తీసుకొచ్చిన వైసీపీ సభ్యులు... ఛైర్మన్ పోడియం వద్ద విజిల్స్ వేస్తూ హంగామా సృష్టించారు. ఈ క్రమంలో సభ కాసేపు వాయిదా పడింది. అనంతరం మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వైసీపీ సభ్యుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందాపూర్ డెయిరీకి, హెరిటేజ్‌కు ఎలాంటి సంబంధం లేదని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. వైసీపీ ఎమ్మెల్సీలు ఎలాంటి ఆధారాలు లేకుండా ఆందోళన చేస్తున్నారని, హెరిటేజ్ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే ఇలాంటి అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బొత్స సత్యనారాయణ మీడియా సమావేశంలో చీజ్ ప్యాకెట్ చూపిస్తూ నెయ్యి అని చెబుతున్నారని... సీనియర్ నేత అయిన బొత్సకు నెయ్యికి, చీజ్ కు తేడా తెలియదా? అని ఎద్దేవా చేశారు.అసత్య ప్రచారం చేస్తున్న బొత్సకు హెరిటేజ్ సంస్థ నోటీసులు కూడా ఇచ్చిందని అచ్చెన్నాయుడు తెలిపారు. అయినా ఆయన బుద్ధి మార్చుకోవడం లేదని... ఇది మన దౌర్భాగ్యమని అన్నారు. హెరిటేజ్ కు, ఇందాపూర్ డెయిరీకి మధ్య సంబంధం ఉన్నట్టు ఏ ఆధారాలు ఉన్నా తీసుకురావాలని అన్నారు. ఏపీలోనే కాకుండా ఏ రాష్ట్రంతో కూడా వ్యాపార లావాదేవీలు జరపకూడదనే నిర్ణయాన్ని హెరిటేజ్ తీసుకుందని చెప్పారు. వైసీపీ సభ్యులు ప్రతిరోజూ ఒకే అంశంపై వాయిదా తీర్మానాన్ని ఇస్తూ శాసనమండలి సమయాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు.ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకుని సాక్షి, భారతి సిమెంట్స్ ద్వారా ప్రజల సొమ్మును జగన్ దోచుకున్నారని... జగన్ మాదిరి హెరిటేజ్ ఎప్పుడూ చేయదని అన్నారు. ఆధారాలు లేకుండా సమాధానం చెప్పాలంటే ఏం చెప్పాలని ప్రశ్నించారు.

## వైభవంగా సలాం బాబా గంధ మహోత్సవం..



**నెల్లూరు, ఆత్మకూరు,ఏఎస్ పేట ,ఫిబ్రవరి 18(సీమ కిరణం న్యూస్ :** ఏఎస్ పేట మండల కేంద్రం కొండపై వెలసిన సలాం బాబా 31 వ గంధ మహోత్సవం బుధవారం రాత్రికి అంగరంగ వైభవంగా నిర్వహించారు. గంధ కలశమును సలాం బాబా ఇంటి నుండి సలాం బాబా మనవడు సయ్యద్ నాయబ్ తలపై ఉంచుకొని మేళ తాళాలతో, భక్తి కీర్తనలతో, ఫకీరుల జరుగులతో, బాణాసంచా కాలుస్తూ ఊరేగింపుగా గ్రామ పురవీధుల గుండా తీసుకువెళ్లి స్థానిక పెద్ద దర్గా అయినా ఖాజా నాయబ్ రసూల్ స్వాముల వారి దర్గాలో గంధ ఎక్కించి తదుపరి ఫక్రుద్దీన్ బాబా దర్గా లో గంధం ఎక్కించి, అక్కడి నుండి సలాం బాబా తండ్రి అజీస్ బాబా దర్గాలో గంధ లేపనం చేసి అనంతరం సలాం బాబా దర్గాకు చేరారు. అక్కడ ప్రత్యేక సలాములు పాడి ఫాతిహా చదివి దువా చేసి సలాం బాబా సమాధికి గంధ లేపనం చేసి భక్తులకు గంధ ప్రసాదాలు పంచిపెట్టారు. గంధం మహోత్సవం సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గంధ మహోత్సవానికి సలాం బాబా భక్తులు భారీగా హాజరయ్యారు. గంధ మహోత్సవ కార్యక్రమాలను సలాం బాబా కుమారులు సయ్యద్ ఖాజా రహమతుల్లా, సయ్యద్ గౌస్ భాషల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం సోదరులు ఎస్ జి ఎన్ ఫయాజ్ అహ్మద్, సయ్యద్ గులాం రసూల్, ఎండి రహమత్ అలీ, పఠాన్ ఫిరోజ్, షేక్ రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు....

## విలేకరులు అందరూ కలిసి మెలిసి ఉండాలి

### డాక్టర్. శంకర్ శర్మ



**కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 19, (సీమకిరణం న్యూస్):** సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ తెలిపారు. కర్నూలుజిల్లా సమాచార భవన ఆవరణలో జర్నలిస్టుల ప్రమాద భీమాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్. శంకర్ శర్మ ముఖ్య అతిథిగా వచ్చి విలేకరులకు ప్రమాద భీమా చేయించారు. ఈసందర్భంగా డాక్టర్. శంకర్ శర్మ మాట్లాడుతూ సమాజంలో జరిగే సంఘటనలు విలేకరుల ద్వారా ప్రజలకు తెలుస్తాయన్నారు. రాజకీయ పార్టీలు సొంతంగా ఛానల్స్ పెట్టుకొని ప్రజలను ప్రభావితం చేస్తున్నారన్నారు. ఇలాంటి తరుణంలో సోషల్ మీడియా వచ్చిందని సోషల్ మీడియాపై నియంత్రణ ఎంతైనా అవసరం అని డాక్టర్. శంకర్ శర్మ తెలిపారు. సోషల్ మీడియా పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. విలేకరులు వార్తల కోసం నిరంతరం కష్టపడుతుంటారని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు సైతం మీడియా ద్వారానే ప్రజలకు చేరుతాయన్నారు. విలేకరులు విధి నిర్వహనలో చాలా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ ప్రతినిధులు రఘుబాబు, చెన్నయ్య, విలేకరులు రామస్వామి, వలి,రంగ,అవినాష్, జాకీర్, శీను, బాష తదితరులు పాల్గొన్నారు.



## పాత రుసుముల ప్రకారమే ట్రేడ్ లైసెన్స్ కట్టండి

### రాష్ట్ర మంత్రి టీజీ భరత్

### వ్యాపారస్తులకు ఊరట కల్పిస్తూ కీలక నిర్ణయం తీసుకున్న రాష్ట్ర మంత్రి



**కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 19, (సీమకిరణం న్యూస్):** కర్నూలు నగరంలోని వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్స్ ఫీజులను పాత రుసుముల ప్రకారమే కట్టాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెంచిన ట్రేడ్ లైసెన్స్ ఫీజును ఇప్పుడే అమలు చేయవద్దని కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు మంత్రి టీజీ భరత్ ఆదేశాలు జారీ చేశారు. గత ఏడాదిలో పాలకవర్గం నగరంలోని ట్రేడ్ లైసెన్స్ రుసుములను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని ఇప్పుడే అమలు చేయవద్దని మంత్రి సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, బలవంతంగా వసూలు చేయొద్దని స్పష్టం చేశారు. వ్యాపారస్తులపై అదనపు భారం పడకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. వ్యాపారస్తులు పాత ఫీజుల ప్రకారమే ట్రేడ్ లైసెన్స్ చెల్లించాలన్నారు.

## ఈ నేల 23 నుండి అంగన్వాడీల దీక్షలు





**వెల్దుర్తి, ఫిబ్రవరి 19, (సీమకిరణం న్యూస్) :** అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, అంగన్వాడీలకు గ్రాడ్యుడిటీ, అమలు చేయాలని, సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలనే ప్రధాన డిమాండ్లతో ఏ ఐ టి యు సి, సి ఐ టి యు,ఐ ఎఫ్ టి యు అంగన్వాడీల రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఈనెల 23 నుండి 27వ తేదీ వరకు సిడిపిఓ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని 27న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని గురువారం కర్నూలు జిల్లా పిడికి ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఏఐటియుసి ) జె.లలితమ్మ, జిల్లా కార్యదర్శి చౌడేశ్వరి సిఐటియు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దర్గా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్. రాధాకృష్ణ నగర కార్యదర్శి నగర అధ్యక్షులు నాగేష్, విజయ్, రఫీలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జె.లలితమ్మ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడంలో విఫలం చెందిందని వారు విమర్శించారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేస్తానని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చినటువంటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం గెలిచి రెండు సంవత్సరాలు కావస్తున్నా అంగన్వాడి కార్మికుల జీతాలు పెంచేందుకు ఇతర సమస్యలు పరిష్కారం చేసేందుకు ముందుకు రావడం లేదని అందుకే ఈనెల 23 నుండి అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కారం కొరకు రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని సిడిపిఓ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు నిర్వహించి 27న చలో కలెక్టరేట్ నిర్వహిస్తామని ఈ లోపు సమస్యల పరిష్కారం కాకపోతే వచ్చే నెల రెండో తేదీ చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# వైభవంగా ఉస్తాద్ బాబా జండా ఉత్సవం..







**నెల్లూరు, ఆత్మకూరు,ఏఎస్ పేట, ఫిబ్రవరి 18 (సీమ కిరణం న్యూస్) :** ఏఎస్ పేట మండల కేంద్రంలో వెలసి ఉన్న హాజరత్ మీర్జా మహమ్మద్ హుస్సేన్ బేగ్ ఉరఫ్ ఉస్తాద్ బాబా స్వాములవారి 58వ గ్రంథ మహోత్సవ జెండా ఉత్సవాన్ని ఉర్దూ కాలమాన ప్రకారం నెలవంకను చూసి బుధవారం రాత్రికి వైభవంగా నిర్వహించారు. జెండాను ఉస్తాద్ బాబా మంజిల్ నుండి ఊరేగింపుగా ఫకీరుల జరుగులతో భక్తి కీర్తనలతో తీసుకువెళ్లి వస్తాద్ బాబా దర్గా వద్ద గల జెండా కట్టపై కట్టారు. ఈ సందర్భంగా ప్రత్యేక సలాములు పాడి దువా చేశారు. మార్చ్ 2వ తేదీ ఉర్దూ కవి సమ్మేళనం, 3వ తేదీ గంధం మహోత్సవం, 4వ తేదీ ఉరుసు, 5వ తేదీ తహలీల్ ఫతేహాలు వైభవంగా నిర్వహించనున్నట్లు దర్గా మేనేజ్మెంట్ ఎండి రహమత్ అలీ తెలిపారు. జెండా ఉత్సవ కార్యక్రమానికి స్థానిక ముస్లిం సోదరులు ఎస్ జి ఎన్ ఫయాజ్ అహ్మద్, సయ్యద్ గులాం రసూల్,షేక్ రహీం, షేక్ ఇమ్దాద్, షేక్ జంషీద్, ఎండి రవుఫ్, పి ఫిరోజ్ ,పి సందానీ, షేక్ ఖాజా రహమతుల్లా స్థానికులు భక్తులు పాల్గొన్నారు...

# చాళుక్య గ్రాండ్ హోటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల









**డోన్ టౌన్, ఫిబ్రవరి 19,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలోని కోర్ట్ రోడ్డులో నూతనంగా నిర్మించబడిన చాళుక్య గ్రాండ్ హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై హోటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హోటల్ యజమానులను అభినందిస్తూ, పట్టణంలో ఆధునిక సౌకర్యాలతో కూడిన వసతి గృహాలు ఏర్పడటం స్థానిక అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. వ్యాపార రంగంలో ఇటువంటి కొత్త పెట్టుబడులు ఉపాధి అవకాశాలను పెంచడంతో పాటు డోన్ పట్టణ ప్రతిష్టను మరింత పెంచుతాయని ఎమ్మెల్యే అన్నారు.

# మాలిక్ బాబా ఆలయంలో ఎమ్మెల్యే కోట్ల ప్రత్యేక పూజలు








**డోన్ టౌన్, ఫిబ్రవరి 19,(సీమ కిరణం న్యూస్):** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని డోన్ పట్టణంలో ఘనంగా నిర్వహిస్తున్న శ్రీ శ్రీ మాలిక్ బాబా ఆరాధన ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఎద్దుల బండలాగుడు పోటీలను డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు.ఉత్సవాల నిర్వహణపై నిర్వాహకులను అభినందిస్తూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత, సాంప్రదాయ విలువలను పెంపొందిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.





# సీఎం సహాయనిధి పేదలకు వరం







**డోన్ టౌన్, ఫిబ్రవరి 19,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారంఈరోజు ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ ఎఫ్) ద్వారా మంజూరైన మొత్తం రూ.15,84,215/-(పదిహేను లక్షల ఎనభై నాలుగు వేల రెండు వందల పదిహేను రూపాయలు) విలువైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొని, లబ్ధిదారులకు స్వయంగా చెక్కులను అందజేశారు. ఈ నిధులు ముఖ్యంగా ఆరోగ్య సంబంధిత చికిత్సల కోసం మంజూరైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రజల అవసరాలను గుర్తించి వారికి అవసరమైన సాయం అందించడం ప్రభుత్వ బాధ్యత. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఊరట కలిగించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోంది అని ,ప్రతీ అర్హులైన పౌరుడు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందేలా మా కృషి కొనసాగుతుంది. ప్రజల సౌఖ్యం, ఆరోగ్యం, అభివృద్ధి మా ప్రాధాన్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# వెల్దుర్తిలో ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు







### పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం..

### వెల్దుర్తిలో ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు

### ఈ నెల 19 నుండి పవిత్ర రమజాన్ ఉపవాస దీక్షలు ఆరంభం...

**వెల్దుర్తి, ఫిబ్రవరి 19, (సీమకిరణం న్యూస్) :** ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసం ఈ నెల 19 నుండి ప్రారంభం అయ్యింది. ఈ నెల 18 బుధవారం సాయంత్రం చంద్ర దర్శనంతో ఈ పవిత్ర నెల ఆరంభం అయ్యింది. బుధవారం రాత్రి ఈషా నమాజ్ తరవాత తరావీహ్ నమాజ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ నెల 19 గురువారం తెల్లవారుజామున తొలి ఉపవాస దీక్ష ఆరభించారు. తెల్లవారు జామున నుండి సూర్య అస్తమయం వరకు దీక్ష చేస్తారు. ప్రతి రోజూ రాత్రి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. ఇలా నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు కొనసాగుతాయి. వచ్చే నెల చంద్రదర్శనం తరవాతి రోజు రంజాన్ పండుగ ఈదుల్ ఫితర్ నిర్వహిస్తారు. ఈ నెల రోజుల ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధ లతో ఉపవాసం ఆచరిస్తారు. దాన ధర్మాలు చేస్తారు. పేదలకు వస్త్రాలు, భోజనాలు ఏర్పాటు చేస్తారు. ధనవంతులు తమ సంపాదనలో రెండున్నర శాతం సొమ్ములు పేదలకు జకాత్ దానం చేస్తారు.

**వెల్దుర్తిలో ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు**

రంజాన్ మాసంలో మసీదులు ఆధ్యాత్మిక శోభతో కళకళలాడుతున్నాయి. ఈ మాసంలో మసీదులలో తరావీహ్ అని పిలిచే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. ఈ ప్రార్థనల సమయంలో పవిత్ర ఖురాన్ మొత్తాన్ని పారాయణం చేస్తారు. వెల్దుర్తిలోని 14వ వార్డులో ఉన్న మదీనా మజీద్ లో తరావీహ్ (రాత్రి ప్రార్థనలు) ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే వెల్దుర్తి జామియా మసీదులో కూడా తరావీహ్ (రాత్రి ప్రార్థనలు) ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జామియా మసీదులో (పెద్ద మసీద్) నెల రోజులు ఉపవాసం చేసే వారికి (షెహరి) ప్రతిరోజు భోజనం సౌకర్యం కల్పించారు. ఉదయం 4 నుండి 5 వరకు ప్రతిరోజు భోజనం సౌకర్యం ఉంటుందని మసీదు పెద్దలు తెలిపారు.

# పోస్టాఫీస్ స్కీమ్స్ స్టాక్ మార్కెట్

## మీ డబ్బు వేగంగా పెరగాలంటే ఏది మంచిది?



డబ్బు పొదుపు చేయాలా? పోస్టాఫీస్ పథకాలా? స్టాక్ మార్కెటా? అనేది చాలామందికి సందేహం. భద్రతకు పోస్టాఫీస్ పథకాలు, అధిక రాబడులకు స్టాక్ మార్కెట్ సరైనవి. అయితే, పూర్తి పెట్టుబడిని ఒకేచోట పెట్టకుండా, రెండింటినీ కలిపి పెట్టుబడి పెట్టడం ద్వారా రిస్క్‌ను సమతుల్యం చేస్తూ మంచి రాబడులు పొందవచ్చు. డబ్బు పొదుపు చేయాలనుకునే చాలా మందికి ఉండే డౌట్ ఏంటంటే.. పోస్టాఫీస్ పథకాల్లో పెట్టుబడి పెట్టాలా? లేక స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్ చేయాలా? అనే అయోమయంలో ఉంటారు. డబ్బు భద్రత ముఖ్యమా? వేగంగా పెరగాలా? అనే అంశాలపై ఆధారపడి ఈ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది అని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

### పోస్టాఫీస్ పథకాలు: భద్రతకు ప్రాధాన్యం

పోస్టాఫీస్ పథకాలు ప్రభుత్వ హామీతో నడుస్తాయి. పీపీఎఫ్, సుకన్య సమృద్ధి యోజన, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్, మంత్లీ ఇన్కమ్ స్కీమ్ వంటి పథకాలు ఉంటాయి. రిస్క్ ఉండదు. ఎందుకంటే ప్రభుత్వ హామీ ఉంటుంది. మార్కెట్ హెచ్చుతగ్గుల ప్రభావం ఉండదు. వడ్డీ రేట్లు ముందే నిర్ణయించబడినందున పెట్టుబడిదారులకు స్థిరమైన ఆదాయం లభిస్తుంది. అయితే ఇక్కడ రాబడులు పరిమితంగా ఉంటాయి. సాధారణంగా పోస్టాఫీస్ పథకాల్లో వడ్డీ రేట్లు ద్రవ్యోల్బణాన్ని స్వల్పంగా మించుతాయే తప్ప, డబ్బు వేగంగా పెరిగే అవకాశం తక్కువ.

### స్టాక్ మార్కెట్: అధిక రాబడి, అధిక రిస్క్

మరోవైపు స్టాక్ మార్కెట్ పెట్టుబడులు దీర్ఘకాలంలో అధిక రాబడులు ఇచ్చే అవకాశం కలిగి ఉంటాయి. మ్యూచువల్ ఫండ్లు, షేర్లలో పెట్టుబడులు పెట్టడం ద్వారా కాంపౌండింగ్ ప్రయోజనం పొందవచ్చు. అయితే మార్కెట్ అస్థిరత కారణంగా స్వల్పకాలంలో నష్టాలు ఎదురయ్యే అవకాశం కూడా ఉంటుంది. సరైన అవగాహన, ఓపిక, క్రమశిక్షణ లేకపోతే రిస్క్ ఎక్కువగా మారుతుంది.

### ఏది బెస్ట్?

నిపుణుల అభిప్రాయం ప్రకారం డబ్బు భద్రత కావాలంటే పోస్టాఫీస్ పథకాలు, డబ్బు వేగంగా పెరగాలంటే స్టాక్ మార్కెట్ అనేది సరైన ఎంపిక. అయితే పూర్తి పెట్టుబడిని ఒకే చోట పెట్టకుండా, రిస్క్‌ను సమతుల్యం చేయడానికి రెండింటినీ కలిపి పెట్టుబడి పెట్టడం మంచిదని సూచిస్తున్నారు. పెట్టుబడి చేసే ముందు మీ ఆదాయం, లక్ష్యాలు, రిస్క్ తీసుకునే సామర్థ్యాన్ని అంచనా వేసుకోవాలి. ముఖ్యంగా స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టే ముందు నిపుణుల సలహా తీసుకోవడం అత్యంత అవసరం అని ఆర్థిక విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

# లక్షా 50 వేలు తగ్గిన వెండి ధర.. మరో రూ.50 వేలు తగ్గనుందా? నిపుణులేమంటున్నారు?




ప్రస్తుతం బంగారం, వెండి ధరలు భారీ స్థాయిలో పతనం అవుతున్నాయి. ఎన్నడు లేని విధంగా పరుగులు పెట్టిన వెండి ధర.. ఇప్పుడు రికార్డు స్థాయిలో పడిపోతుంది. రానున్న రోజుల్లో ఇంకా భారీ స్థాయిలో పతనమయ్యే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు నిపుణులు.. ప్రస్తుతం బంగారం, వెండి ధరలు భారీ స్థాయిలో దిగి వస్తున్నాయి. వెండి విషయానికొస్తే ఎన్నడు లేని విధంగా పరుగులు పెట్టగా, ప్రస్తుతం అంతే స్థాయిలో పతనం అవుతోంది. అయితే, బంగారం, వెండి ధరలు ఇప్పటికీ వాటి ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయిల కంటే చాలా తక్కువగా ఉన్నందున, బంగారం, వెండి పెట్టుబడిదారులకు ఇది మంచి అవకాశాన్ని అందిస్తుంది. అయితే బులియన్ మార్కెట్‌లో వెండి ధరల పతనం ప్రకంపనలు సృష్టిస్తోంది. కేవలం గడచిన 19 రోజుల్లోనే కిలో వెండి ధర ఏకంగా లక్షా 50 వేల రూపాయల మేర దిగిరావడం ఇన్వెస్టర్లను, కొనుగోలుదారులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. గత నెల చివరలో రూ.4లక్షల10 వేల ఆల్-టైమ్ గరిష్ట స్థాయికి చేరిన వెండి. ప్రస్తుతం రూ.2 లక్షల 60 వేల దిగువకు ట్రేడవుతోంది. ఈ భారీ పతనం వెనుక అనేక కారణాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. భవిష్యత్తులో వెండి ఎంత వరకు తగ్గుతుందో నివేదికల ద్వారా తెలుసుకుందాం.బులియన్ మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం ప్రస్తుతం వెండి ధరల పతనానికి ప్రధానంగా మూడు కారణాలు ఉన్నాయి. 1. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపుపై వేచి చూసే ధోరణిని అవలంబించడం, అమెరికా డాలర్ ఇండెక్స్ బలపడటం వెండి ధరలపై తీవ్ర ఒత్తిడిని పెంచింది. ఇక అంతర్జాతీయ ఎక్స్ఛేంజీలు (జూవీజుశ) వెండి ఫ్యూచర్స్ ట్రేడింగ్‌పై మార్జిన్లను పెంచడంతో, ఇన్వెస్టర్లు తమ పొజిషన్లను వదిలించుకోవాల్సి రావటం రెండో కారణంగా ఉంది. ఇక చివరిగా ఈ నెల ప్రారంభంలో వెండి కేజీ రూ.4 లక్షలు దాటాక పెట్టుబడిదారులు లాభాలు బుక్ చేసుకోవటం కూడా మార్కెట్లో రేట్లు ఒక్కసారిగా కుప్పకూలేలా చేశాయి

### ఇంకా ఎంత తగ్గుతుంది?

రానున్న రోజుల్లో వెండి ధర భారీగా తగ్గే అవకాశాలు ఉన్నాయని బులియన్ మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఒక వేళ అంతర్జాతీయ పరిస్థితులు ఇంకా దిగజారితే లేదా అమెరికాలో వడ్డీ రేట్లు అనూహ్యంగా పెరిగితే మరో రూ.50 వేలు తగ్గే అవకాశం ఉందంటున్నారు. అంటే అప్పుడు కిలో వెండి ధర 2 లక్షలకు పడిపోయే అవకాశం ఉంటుంది.

# వ్యర్థాల నుంచి వైట్ గోల్డ్‌ను వెలికి తీస్తున్నారు! ఖనిజాల కొరత తీరుస్తున్న చెత్త కుప్పలు.. ఎలాగంటే?



లిథియం, కోబాల్ట్ వంటి కీలక ఖనిజాల కొరతతో భారత్, పెరుగుతున్న ఇ-వ్యర్థాలను ప్రత్యామ్నాయ వనరుగా మారుస్తోంది. పట్టణ మైనింగ్ ద్వారా వ్యూహాత్మక ఖనిజాలను వెలికితీయడం దేశ ఆర్థిక వ్యవస్థకు, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి కీలకం. హర్యానాలో ఇ-స్కూటర్ బ్యాటరీల నుండి 'వైట్ గోల్డ్' లిథియంను విజయవంతంగా తయారు చేస్తున్నారు. థియం, కోబాల్ట్, నికెల్ వంటి వ్యూహాత్మక ఖనిజాల కొరతను ఎదుర్కొంటున్న భారత్, పెరుగుతున్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలు (ఇ-వేస్ట్)ను ప్రత్యామ్నాయ వనరుగా మార్చుకుంటోంది. స్మార్ట్‌ఫోన్లు నుంచి ఎలక్ట్రిక్ వాహనాలు, యుద్ధ విమానాల తయారీ వరకు అవసరమైన ఈ ఖనిజాలను వ్యర్థాల నుంచే వెలికితీయడంపై దృష్టి సారిస్తోంది. నివేదిక ప్రకారం.. దేశంలో వేగంగా పెరుగుతున్న ఇ-వేస్ట్ రంగం ఇప్పుడు కీలక ఖనిజాలకు ఒక బంగారు గనిగా మారుతోంది. దేశీయ మైనింగ్ కనీసం మరో దశాబ్దం పాటు గణనీయమైన ఉత్పత్తి ఇవ్వే అవకాశం లేకపోవడంతో భారత్ తన ఎలక్ట్రానిక్ వ్యర్థాల వైపు మొగ్గు చూపింది.

**భారీగా ఇ-వేస్ట్ ఉత్పత్తి**

అధికారిక గణాంకాల ప్రకారం.. గత సంవత్సరం భారత్ సుమారు 1.5 మిలియన్ టన్నుల ఇ-వేస్ట్‌ను ఉత్పత్తి చేసింది. ఇది దాదాపు 2 లక్షల చెత్త ట్రక్కులను నింపే పరిమాణం. అయితే వాస్తవ సంఖ్య దీనికంటే రెట్టింపు ఉండవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ వ్యర్థాల్లో హార్డ్‌డిస్కులు, బ్యాటరీలు, ఎలక్ట్రానిక్ భాగాలు ఉండి, వీటిలో అరుదైన భూమి ఖనిజాలు అధికంగా ఉంటాయి.

**హర్యానాలో 'వైట్ గోల్డ్' తయారీ**

హర్యానా రాష్ట్రంలోని ఎక్సిగో రీసైక్లింగ్ ప్లాంట్‌లో ఆధునిక యంత్రాల సహాయంతో ఈ-స్కూటర్ బ్యాటరీలను మొదట నల్లటి పొడిగా మారుస్తున్నారు. ఆ పొడిని రసాయన ప్రక్రియల ద్వారా ద్రవంగా చేసి, ఫిల్టర్ చేసి, ఆవిరి చేయడం ద్వారా చివరికి చక్కటి తెల్లటి లిథియం పొడిని తయారు చేస్తున్నారు. ఈ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించిన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త, లిథియంను వైట్ గోల్డ్ గా అభివర్ణించారు.

**పట్టణ మైనింగ్‌కు ఆర్థిక విలువ**

ఇ-వేస్ట్ నుంచి ఖనిజాలను వెలికితీయడాన్ని పట్టణ మైనింగ్‌గా పిలుస్తారు. పరిశ్రమ అంచనాల ప్రకారం.. ఈ రంగం వార్షికంగా 6 బిలియన్‌ల వరకు విలువ కలిగి ఉంది. ఇది దేశం మొత్తం ఖనిజ అవసరాలను పూర్తిగా తీర్చకపోయినా, దిగుమతులపై ఆధారాన్ని తగ్గించడంలో, సప్లయ్ చైన్‌ను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించగలదని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే, భారత్‌లో ఉత్పత్తి అవుతున్న ఇ-వేస్ట్‌లో పెద్ద భాగం ఇప్పటికీ అనధికారిక బ్యాక్‌యార్డ్ వర్క్‌షాప్‌లలోనే విడదీయబడుతోంది. అక్కడ రాగి, అల్యూమినియం వంటి సులభంగా అమ్ముడయ్యే లోహాలకే పరిమితం అవుతూ, లిథియం, కోబాల్ట్ వంటి కీలక ఖనిజాలు వృథా అవుతున్నాయి.

# జీతం స్లిప్‌లపై దాగి ఉన్న 'ప్రొఫెషనల్ ట్యాక్స్' గురించి మీకు తెలుసా? దీన్ని ఎవరెవరు చెల్లిస్తారు?




జీతం పొందే వ్యక్తులకు, వృత్తిపరమైన పన్ను అనేది మీ గ్రాస్ సాలరీ నుండి మినహాయింపు. ఇది మీ జుజలో భాగం కాదు. ఇది మిమ్మల్ని నియమించడానికి మీ కంపెనీ ఖర్చు. బదులుగా, క్లియర్ టాక్స్ ప్రకారం, ప్రొఫెషనల్ టాక్స్ అనేది మీరు ఇంటికి తీసుకెళ్లే జీతం నుండి మినహాయింపు.. భారతదేశంలో పన్ను చెల్లింపుదారులు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వంతో సహా బహుళ స్థాయిలలో ప్రత్యక్ష, పరోక్షంగా వివిధ పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. పరోక్ష పన్నులలో +ూ, ూ ఉన్నాయి. అయితే ప్రత్యక్ష పన్నులలో ఆదాయపు పన్ను వంటి నిబంధనలు ఉన్నాయి. ప్రత్యక్ష పన్నుకు ఒక ఉదాహరణ ప్రొఫెషనల్ టాక్స్. దీనిని దేశవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాలు విధిస్తాయి. ఆదాయపు పన్ను వలె ఇది ఉన్నప్పటికీ పన్ను విధించే రాష్ట్రాలలో వారి వృత్తుల నుండి ఆదాయం సంపాదించే వారికి ప్రొఫెషనల్ టాక్స్ చాలా ముఖ్యమైనది. ఇది ఆర్థిక ప్రణాళికకు సంబంధించి ఎక్కువ స్పష్టతను అందిస్తుంది. ప్రొఫెషనల్ టాక్స్ అంటే ఏమిటి? ఎవరు చెల్లించాలి? ఏ రాష్ట్రాలు దానిని విధిస్తాయి? పూర్తి వివరాలు తెలుసుకుందాం..

### ప్రొఫెషనల్ టాక్స్ అంటే ఏమిటి?

వృత్తి పన్ను అనేది రాష్ట్ర ప్రభుత్వాలు వృత్తి, వాణిజ్యం లేదా ఉపాధిలో నిమగ్నమైన వ్యక్తులు లేదా కంపెనీలపై విధించే ప్రత్యక్ష పన్ను. ఇది సంపాదించిన ఆదాయంలో ఒక శాతంగా విధిస్తారు. యజమానులు ఉద్యోగుల జీతాల నుండి వృత్తిపరమైన పన్నును తీసివేస్తుండగా, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు దానిని నేరుగా రాష్ట్ర ప్రభుత్వాలకు చెల్లించాలి. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 276 ప్రకారం.. వృత్తిపరమైన పన్ను సంవత్సరానికి రూ.2,500 మించకూడదు. ఆదాయపు పన్ను చట్టం, 1961 ప్రకారం, వృత్తిపరమైన పన్ను మినహాయింపులు అందుబాటులో ఉన్నాయి. ఇవి మీ పన్ను విధించదగిన ఆదాయాన్ని తగ్గించగలవు. అలాగే మీ మొత్తం పన్ను బాధ్యతను తగ్గించగలవు. ఇది రాష్ట్ర స్థాయి పన్ను కాబట్టి, దాని నిర్మాణం రాష్ట్రం నుండి రాష్ట్రానికి మారవచ్చు.

### భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు వృత్తి పన్ను విధించవు:

వృత్తిపన్ను విధించే రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మణిపూర్, మేఘాలయ, మిజోరం, ఒడిశా, పుదుచ్చేరి, తమిళనాడు, త్రిపుర, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ ఉన్నాయి. వృత్తిపరమైన పన్ను విధించని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో అరుణాచల్ ప్రదేశ్, ఢిల్లీ, గోవా, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, నాగాలాండ్, పంజాబ్, రాజస్థాన్, సిక్కిం, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, అండమాన్ నికోబార్, చండీగఢ్, డామన్ దయ్యూ, దాద్రా నగర్ హవేలీ, లక్షద్వీప్ ఉన్నాయి.

### వృత్తి పన్ను ఎవరు చెల్లించాలి?

ఒక వృత్తి నుండి ఆదాయం సంపాదించే ఎవరైనా దానిని విధించే రాష్ట్రాలకు వృత్తిపరమైన పన్ను చెల్లించాలి. ఇందులో వైద్యులు, న్యాయవాదులు, కన్సల్టెంట్ల వంటి జీతాలు పొందే ఉద్యోగులు, నిపుణులు కూడా ఉన్నారు. జీతం పొందే వ్యక్తులు, ప్రభుత్వ, ప్రైవేట్ కంపెనీలలోని ఉద్యోగులు వృత్తిపరమైన పన్ను చెల్లించాల్సి ఉంటుంది. నిపుణులు , వైద్యులు, న్యాయవాదులు, ఆర్కిటెక్ట్‌లు, చార్టర్డ్ అకౌంటెంట్లు మొదలైన వృత్తులలో పనిచేసే వ్యక్తులు వృత్తిపరమైన పన్ను చెల్లించాల్సి ఉంటుంది. వ్యాపార యజమానులు, అనేక రాష్ట్రాల్లో స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, వ్యవస్థాపకులు కూడా వృత్తిపరమైన పన్ను చెల్లించాల్సి ఉంటుంది. అయితే నిర్దిష్ట మొత్తం కంటే తక్కువ సంపాదించే వ్యక్తులకు వృత్తిపరమైన పన్ను వర్తించదు. ఖచ్చితమైన మినహాయింపు పరిమితి రాష్ట్రం నుండి రాష్ట్రానికి మారుతుంది.

### ప్రొఫెషనల్ ట్యాక్స్ మీ జుజలో భాగమా?

జీతం పొందే వ్యక్తులకు, వృత్తిపరమైన పన్ను అనేది మీ గ్రెస్ సాలరీ నుండి మినహాయింపు. ఇది మీ జుజలో భాగం కాదు. ఇది మిమ్మల్ని నియమించడానికి మీ కంపెనీ ఖర్చు. బదులుగా, క్లియర్ టాక్స్ ప్రకారం, ప్రొఫెషనల్ టాక్స్ అనేది మీరు ఇంటికి తీసుకెళ్లే జీతం నుండి మినహాయింపు. ఇది ప్రతి నెలా మీ ఆ నెల స్థూల జీతం ఆధారంగా లెక్కిస్తారు.

### ఆదాయపు పన్ను వర్సెస్ వృత్తి పన్ను

ఆదాయపు పన్ను , వృత్తిపరమైన పన్ను రెండూ ప్రత్యక్ష పన్నులు అయినప్పటికీ, అవి గణనీయంగా భిన్నంగా ఉంటాయి. ఒక ఆర్థిక సంవత్సరంలో ఒక వ్యక్తి లేదా సంస్థ ఆదాయంపై కేంద్ర ప్రభుత్వం ఆదాయపు పన్నును విధిస్తుంది. ఆదాయపు పన్ను రేటు ప్రభుత్వం నిర్ణయించే పన్ను చెల్లింపుదారుల పన్ను స్లాబ్‌పై ఆధారపడి ఉంటుంది. ఈ పన్ను భారతదేశం అంతటా వర్తిస్తుంది. అలాగే నిర్దిష్ట మొత్తాన్ని సంపాదించే వ్యక్తులు, సంస్థలపై విధిస్తారు. మీరు ఎంత ఎక్కువ సంపాదిస్తే, పన్ను రేటు అంత ఎక్కువగా ఉంటుంది. గరిష్ట పరిమితి ఉండదు. దీనికి విరుద్ధంగా కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగి వ్యక్తులు, నిపుణులు, వ్యాపార యజమానుల స్థూల జీతంపై వృత్తిపరమైన పన్నును విధిస్తాయి. ఇది వృత్తి లేదా వాణిజ్యంపై ఆధారపడి ఉంటుంది. కొన్ని రాష్ట్రాలు వృత్తిపరమైన పన్నును విధిస్తా. మరికొన్ని రాష్ట్రాలు మినహాయింపులను అందిస్తాయి. వృత్తిపరమైన పన్నుకు గరిష్ట పరిమితి రూ.2,500. వృత్తి పన్నును సాధారణంగా నెలవారీగా చెల్లిస్తారు. ఆదాయపు పన్నును సాధారణంగా ఏటా చెల్లిస్తారు. ఆదాయపు పన్నులో పెరుగుతున్న స్లాబ్‌లు ఉంటాయి. అయితే వృత్తి పన్నులో రాష్ట్రాల వారీగా మారే స్థిర స్లాబ్‌లు ఉంటాయి. ఆదాయపు పన్నును స్వీయ-దాఖలు లేదా TDS ద్వారా చెల్లిస్తారు. అయితే వృత్తి పన్నును యజమానులు జీతం పొందే వ్యక్తుల నుండి మినహాయించుకుంటారు.

# మ్యూచువల్ ఫండ్స్‌లో రాబడి చూడాలంటే ఎన్నేళ్లు ఓపిగ్గా ఉండాలి? కొత్త పెట్టుబడిదారులు తప్పక తెలుసుకోండి!




మ్యూచువల్ ఫండ్‌లలో పెట్టుబడి పెడుతున్నారా? ప్రారంభ సంవత్సరాల్లో మార్కెట్ అస్థిరత కారణంగా నష్టాలు సహజం. కానీ భయపడి పెట్టుబడులను నిలిపివేయవద్దు. ఆర్థిక నిపుణుల ప్రకారం, 5-7 సంవత్సరాల తర్వాత షాలు రికవరీ అయి, సానుకూల రాబడులను అందిస్తాయి. ఓపికగా ఉండటమే కీలకం. మీరు మ్యూచువల్ ఫండ్ (సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్)లో పెట్టుబడి పెట్టాలని భావిస్తున్నారా? లేదా ఇప్పటికే షా ప్రారంభించి పోర్ట్‌ఫోలియోలో నష్టాలు కనిపించి ఆందోళన చెందుతున్నారా? అయితే ముందుగా ఈ విషయం తెలుసుకోవాల్సిందే. ప్రస్తుతం ప్రతి నెలా చిన్న మొత్తాలతో పెట్టుబడి పెట్టేందుకు ఎక్కువ మంది మ్యూచువల్ ఫండ్ లను ఎంచుకుంటున్నారు. దీర్ఘకాలంగా క్రమశిక్షణతో లో పెట్టుబడి పెడితే, కాంపౌండింగ్ ఇంట్రెస్ట్‌తో పెద్ద నిధి సృష్టించుకోవచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. అయితే దీనికి ఓపిక, దీర్ఘకాలిక దృష్టికోణం అత్యంత కీలకం.

### ప్రారంభ సంవత్సరాల్లో నష్టాలు సహజమే


డేటా ప్రకారం 2000 సంవత్సరం తర్వాత స్టాక్ మార్కెట్‌లో తీవ్ర అస్థిరత ఉన్న అనేక కాలాలు ఉన్నాయి. ఈ సమయంలో ప్రారంభించిన షాలు మొదటి 1--3 సంవత్సరాల్లో ప్రతికూల రాబడిని చూపిన సందర్భాలు చాలానే ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో 1 సంవత్సరం షా రాబడి -65 శాతం వరకు పడిపోయింది. 2 సంవత్సరాల షా రాబడి -40 శాతం వరకు తగ్గింది. 3 సంవత్సరాల రాబడి -22 శాతం వరకు నమోదైంది. ఇలాంటి పరిస్థితులు పెట్టుబడిదారులను భయపెడతాయి. కానీ మార్కెట్ తిరోగమనంలో ప్రారంభమైతే, స్వల్పకాలంలో లాభం కనిపించకపోవడం సహజమని నిపుణులు చెబుతున్నారు. తక్కువ కాలంలో పెట్టుబడి పెట్టినప్పుడు "టైమింగ్ రిస్క్" ఎక్కువగా ఉంటుంది.5 నుంచి 7 సంవత్సరాల తర్వాత రికవరీ

ఆర్థిక విశ్లేషణల ప్రకారం 5 నుంచి 7 సంవత్సరాల కాలం తర్వాత చాలా పెట్టుబడులు రికవరీ దశలోకి ప్రవేశిస్తాయి. మార్కెట్ పతన సమయంలో ప్రారంభమైన అనేక 5 సంవత్సరాల లు, తిరిగి కోలుకున్న తర్వాత మధ్య నుంచి రెండంకెల వార్షిక రాబడులను అందించాయి. 7 సంవత్సరాల తర్వాత చాలా రోలింగ్ పీరియడ్‌లలో షాలు సానుకూల రాబడిని చూపినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ దశలోనే కాంపౌండింగ్ ప్రభావం స్పష్టంగా కనిపించడం ప్రారంభమవుతుంది.

**7 సంవత్సరాల తర్వాతే నిజమైన దీర్ఘకాల పెట్టుబడి**

నిపుణుల అభిప్రాయం ప్రకారం.. 7 సంవత్సరాల తర్వాత కాలాన్ని నిజమైన దీర్ఘకాల పెట్టుబడిగా పరిగణిస్తారు. ఈ దశలో మార్కెట్ హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ, వాటి ప్రభావం సగటు అయిపోతుంది. ఫలితంగా రాబడుల్లో స్థిరత్వం కనిపించడం ప్రారంభమవుతుంది. చాలా మంది పెట్టుబడిదారులు ప్రారంభించిన తర్వాత 1 లేదా 2 సంవత్సరాల్లో పోర్ట్‌ఫోలియో నష్టాల్లో ఉండటాన్ని చూసి పెట్టుబడిని మధ్యలోనే నిలిపివేస్తారు. ఇది పెద్ద తప్పిదమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీర్ఘకాలంలో మార్కెట్ హెచ్చుతగ్గులు సగటుగా మారి, రాబడులు మెరుగుపడతాయని వారు సూచిస్తున్నారు.

# భారత్‌కు బంగారం దిగుమతి చేసే టాప్ 5 దేశాలు ఇవే!








బంగారం విలువ ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో బంగారం రేట్లు ఆకాశాన్ని అంటుతున్నాయి. రోజు రోజుకు ధరలు విపరీతంగా పెరుగుతూ చుక్కలు చూపిస్తున్నాయి. అయితే బంగారం ధరలు పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఇక గోల్డ్ రేట్స్ పెరుగుతున్నప్పటి నుంచి బంగారానికి సంబంధించిన అనేక వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలోనే అసలు భారత్ ఏ దేశాల నుంచి ఎక్కువ బంగారం దిగుమతి చేసుకుంటుందో తెలుసుకోవడానికి చాలా మంది ఆసక్తి చూపుతున్నారు. కాగా, భారత్‌కు బంగారం దిగుమతి చేసే టాప్ 5దేశాలు ఏవో చూసేద్దాం.

భారత దేశం స్విట్జర్లాండ్ నుంచి అత్యధిక బంగారాన్ని దిగుమతి చేసుకుంటుంది. ఇండియాకు బంగారం దిగుమతి చేసే దేశంలో స్విట్జర్లాండ్ మొదటి స్థానంలో ఉంది. 2024 నుంచి 2026 వరకు ఈ దేశం భారత దేశానికి దాదాపు రూ. 1,77,767.10 కోట్ల బంగారాన్ని దిగుమతి చేయడం జరిగింది.

**1 / 5**

అదేవిధంగా భారత దేశం బంగారం దిగుమతి చేసుకునే దేశాలలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రెండవ స్థానంలో ఉంది. ఈ దేశం భారత దేశానికి ఇప్పటి వరకు దాదాపు రూ. 1,46,022.98 కోట్ల విలువైన బంగారాన్ని దిగుమతి చేసింది.

**2 / 5**

దక్షిణా ఫ్రికా భారత్‌కు బంగారం దిగుమతి చేసే దేశంలో మూడవ స్థానంలో ఉంది. ఈ దేశంలో అత్యధిక బంగారు నిక్షేపాలు ఉన్నాయి. బంగారు గనులు ఎక్కువగా ఉన్న దేశల్లో ఇది టాప్ 5లో



ఉంటుంది. అయితే భారత్ దక్షిణాఫ్రికా నుంచి దాదాపు రూ.57,592.91 కోట్ల విలువైన బంగారాన్ని దిగుమతి చేసుకుంది.

**3 / 5**

భారత దేశానికి అత్యధిక బంగారాన్ని దిగుమతి చేసే దేశాలలో పెరూ నాలుగో స్థానంలో నిలిచింది. ఈ దేశం నుంచి భారత్ దాదాపు రూ. 38,183.65 కోట్ల బంగారాన్ని దిగుమతి చేసుకుంది.

**4 / 5**

ఇక చివరగా ఇండియాకు అత్యధిక బంగారం దిగుమతి చేసే దేశాలలో ఆస్ట్రేలియా ఐదవ స్థానంలో ఉంది. అత్యధిక బంగారు గనులు ఉన్న దేశంలో ఇది మొదటి స్థానంలో ఉంది. అయితే ఆస్ట్రేలియా నుంచి ఇప్పటి వరకు భారత దేశం దాదాపు. రూ. 27,118.55 కోట్ల విలువైన బంగారాన్ని దిగుమతి చేసుకుంది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com